## డప్పు కొట్టి...చిందేసి చెపుతున్నా...
## రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ఎజెండా

4

- డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
బుధవారం 08 జనవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# జర్నలిస్ట్ ముఖేష్ హంతకులను కఠినంగా శిక్షించాలి

- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి
- టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

జాతీయ మీడియా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్‌ను పాశవికంగా హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) రాష్ట్ర నాయకత్వం పిలుపులో భాగంగా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ హత్యను నిరసిస్తూ మంగళవారం ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్ నుంచి మయూరి సెంటర్ మీదుగా జిల్లా పరిషత్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు ద్విచక్ర వాహనాలతో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను హత్య చేసిన నిందితులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... 120 కోట్ల రూపాయల రోడ్డు కాంట్రాక్ట్ పనిలో మిగతా 2లో..




## నాయీ బ్రాహ్మణ సంఘం ఎన్నికల్లో
## జగదీష్ ప్రభంజనం...

- ఏకగ్రీవంగా ఎన్నిక...
- విజయోత్సవ మోటార్ సైకిల్ ర్యాలీ

3



## రేవంత్ రెడ్డి వెంట నడుద్దాం.. వర్గీకరణను సాధిద్దాం

- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పిడమర్తి, వక్కలగడ్డ

5






## రైతుభరోసా అమలుకు చర్యలు వేగవంతం

- మంత్రి తుమ్మల

5

## నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చెయ్యాలి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

3



## శభాష్ 'చందు'...

- ఆయన క్లిక్‌కి జాతీయ బహుమతి





**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి వ్యక్తిగత ఛాయ చిత్రగ్రాహకుడిగా పనిచేస్తున్న చందుకి జాతీయ స్థాయి ఘనత దక్కింది. జనవరి 5,6వ తేదీలలో హుస్సేన్ ఖాన్ ఆధ్వర్యంలో ఒడిస్సా రాష్ట్రంలో సెవెంత్ నేషనల్ వర్క్షాప్ పేరుతో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో కన్సొలేషన్ విభాగంలో ప్రథమ బహుమతి లభించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిస్సా సహా పలు రాష్ట్రాలకు చెందిన 120 మందికి పైగా దిగ్గజ ఫొటోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గిరిజన జాతిలోని బొండాస్ అనే ఓ తెగకు సంబంధించిన వారి సాంప్రదాయ వేషధారణ, నృత్యాలు, జీవన శైలి విధానాలపై ఈ వర్క్ షాపు జరిగింది. ఇందులో దిగ్గజ ఫొటోగ్రాఫర్లతో పోటీపడిన చందుకి కన్సొలేషన్ విభాగంలో బహుమతి లభించడం విశేషం. చందుకి జాతీయ స్థాయిలో బహుమతి రావడం పట్ల జిల్లాకు చెందిన ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

# జర్నలిస్ట్ ముఖేష్ హంతకులను కఠినంగా శిక్షించాలి

(మొదటిపేజీ తరువాయి..)

జరుగుతున్న అవినీతిని వార్త రూపంలో బయటపెట్టినందుకు జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ ను అత్యంత పాశవికంగా హత్య చేసి సెప్టిక్ ట్యాంక్‌లో డెడ్ బాడీని దాచి పెట్టడం బాధాకరం అన్నారు. వృత్తి పరంగా వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తూ అవినీతిని బయటపెట్టె జర్నలిస్టు లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భద్రత కల్పించ డంలో పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శిం చారు. జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని డిమాం డ్ చేశారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించే విధంగా పటిష్టమైన చట్టాలు తీసుకురావాలని ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదినారాయ ణ డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.టి.వి ఉదయ్, మందుల ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, వీడియో జర్నలిస్టు అధ్యక్షులు నాగరాజు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి




షేక్ జానీపాషా, శ్రీధర్ శర్మ, నగర కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షుడు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్‌రెడ్డి, టెంజూ నగర కార్యదర్శి కరీష అశోక్, సాయి, శ్రీనివాస్, నగేష్, వెంకటేశ్వర రెడ్డి, మోహన్, వెంకటేశ్వర్లు, బాబు, రాజేంద్రప్ర సాద్, కృష్ణారావు, మక్కా రవీందర్, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపిన కోరం కనకయ్య, మేకల మల్లిబాబు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాదులోని వారి క్యాంప్ ఆఫీస్ లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి, ఖమ్మం జిల్లాలోని యాదవుల సమస్యలపై వివరించగా సానుకూలంగా పొంగులేటి స్పందించి ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ హయాంలో ఈ విధంగా అయితే 6 గ్యారంటీల పథకాల అమలు జరుగుతూ ఉన్నదో, బడుగు బలహీన వర్గాల సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధికి కట్టుబడి ఉన్నదో, కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి ఉండిన యాదవుల సమస్యలను ఇప్పటికే గుర్తించామని, తప్పకుండా, త్వరలో అందరికీ న్యాయం చేకూర్చే విధానం ప్రకటిస్తామని హామీ ఇచ్చారని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ ఫతే మహమ్మద్, బానోత్ చింతు, మూల మధుకర్ రెడ్డి, చేపల శ్రీను, కంబాల ముసలయ్య, రాసాల నాగేశ్వర్రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇజ్రాయేల్ యాత్రకు కార్యాలయం ప్రారంభించిన బిషప్ హౌస్ ప్రొక్రేటర్ ఫాదర్ ఐజక్



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఖమ్మం పట్టణం బైపాస్ రోడ్డులోని స్థానిక కరుణగిరి కాంప్లెక్స్ నందు బిషప్ హౌస్ ప్రొక్రేటర్ ఫాదర్ ఐజక్ చే హోలీల్యాండ్ టూర్ అనగా యెరూషలేము యాత్రకు వెళ్ళదలచిన క్రైస్తవ విశ్వాసులకు మార్గదర్శకం చేయుటకు కార్యాలయము ప్రారభించబడినది . యెరూషలేము యాత్రకు వెళ్లాలని అనేక క్రైస్తవ విశ్వాసులకు ఆశా ఆసక్తి ఉన్నప్పటికీ ఎలా వెళ్లాలో తెలియక చాలామంది ఇబ్బంది పడుతున్నారని ఇలాంటి కార్యాలయం అందుబాటులో ఉండుట వలన అందరికి అనుకూల మరియు సుళువైన విధంగా మార్గం సుగమనమౌతుందని భావించి క్రైస్తవ విశ్వాసులందరు ఈ మంచి అవకాశం వినియోగించుకుంటే మంచిదని ఫాదర్ ఉపన్యసించారు . కార్యాలయము నిర్వాహకులు డాక్టర్ మాచర్ల శేఖర్ బాబు మాట్లాడుతూ యెరూషలేము యాత్రలో ఇశ్రాయేల్ దేశంతోపాటు ఈజిప్ట్ పాలస్తీనా మరియు జోర్డాన్ అను మొత్తం నాలుగు దేశాలలో పరిశుద్ధ బైబిల్ గ్రంథములోని అనేక పవిత్ర స్థలాలను చూపిస్తూ వాటి ప్రాముఖ్యతను సంపూర్ణంగా వివరిస్తూ ఈ యాత్ర ఉంటుందని తెలిపారు . ఈ కార్యక్రమములో పాస్టర్ శ్యామ్ బాబు,ద్రబదర్ కరుణాకర్ , బ్రదర్ ప్రభాకర్, బ్రదర్ రాఘవులు బ్రదర్ ఛారి , బ్రదర్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతిలో సమగ్ర భూ సర్వే చేపట్టాలి



- **అనుభవంలో ఉన్న ప్రతి రైతుకు భూ ఆధార్ కార్డు ఇవ్వాలి**
- **తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**ఏన్కూరు, కెరటం న్యూస్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ స్థానం లో నూతన రెవెన్యూ చట్టం భూ భారతి 2024 లో మొదటి ప్రాధాన్యత సమగ్ర భూ సర్వే కి ఇచ్చి సాగు భూమి అనుభవం లో ఉన్న ప్రతి రైతుకు భూ ఆధార్ కార్డు ఇవ్వాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమా ండ్ చేశారు. మంగళవారం ఏన్కూరు ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 1971 రెవెన్యూ చట్టంలో 26 సెక్షన్ అనుభవదారి కాలం భూ భారతి ఆర్వో ఆర్ చట్టం 2024 పునరుద్ధరణ చేసి సాగు లో ఉన్న ప్రతి రైతుకు భూ ఆధార్ కార్డు ఇవ్వాలి అని అన్నారు,2011 లెస్సెడ్ సాగుదారుల చట్టం ప్రకారం కౌలు రైతులకు గ్రామ సభలు ద్వారా గుర్తింపు కార్డులు జారీ చేసి ప్రభుత్వ సబ్సిడీ, పంట నష్టపరిహారం, బ్యాంకు రుణం, అందించాలి అని అన్నారు, ఖమ్మం జిల్లాలో లక్ష మంది రైతులకు పైగా రుణమాఫీ కాలేదని అన్నారు, నాలుగో విడత రుణమాఫీ జాబితా నేటికీ సోసైటి లకు చేరలేదని ఏలాంటి మినహాయింపు లేకుండా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు, చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు డిమాండ్ చేస్తూ 42 రోజు నుంచి నిరవధిక నిరహార దీక్ష లో ఉన్న జగ్జత్ సింగ్ దాలైవాల ప్రాణాలు కాపాడాలి అని అన్నారు, అతని ప్రాణాలకు ముప్పు ఏర్పడింది అని అందు కు కేంద్ర ప్రభుత్వం భాధ్యత వహించాలి అన్నారు, రైతాంగ సమస్యలు ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక కోసం బుధవారం ఖమ్మం అర్బన్ మండలం కొత్తగూడెం గ్రామంలో జిల్లా రైతు సదస్సు నిర్వహిం చడం జరుగుతుంది అని సదస్సులో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ పాల్గొంటారు అని అన్నారు ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు దొంతి బోయిన నాగేశ్వర రావు, నందూరి శ్రీనివాసరావు,నేల్లపట్ల వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఇటికాల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చెయ్యాలి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలంలో పర్యటించి రూ. 26.30 కోట్ల వ్యయంతో పలు రోడ్ల నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, జి.పి., ఆరోగ్య ఉప కేంద్ర భవనాలకు ప్రారంభోత్సవాలు చేసారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ జిల్లాలో మారుమూల ప్రాంతమైన ఎర్రుపాలెం మండల అభివృద్ధి దిశగా చేపట్టే పనులను నిర్ణిత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని అధికారులను సూచించారు. ఎర్రుపాలెం మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ప్రస్తుతం చేస్తున్న పనులు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని, నాణ్యత అంశంలో ఎక్కడా రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మీనవోలు గ్రామంలో 21 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, పేగళ్ల పాడు గ్రామంలో 8.80 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం, మధిర నుండి ఎర్రుపాలేం ఆర్ అండ్ బి రోడ్డు 17/0 కిలోమీటర్ నుండి 21/3 వరకు, ఎర్రుపాలెం పట్టణ పరిధిలో 18 కోట్ల ప్లాన్ నిధులతో నాలుగు వరుసల రహదారి పనులు, ఎర్రుపాలెం గ్రామంలో 30.60 లక్షలతో చేపట్టిన అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు, ఎస్సీ కాలనీలో 11.25 లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు, తెల్లపాలెం వద్ద 9.80 లక్షలతో చేపట్టిన 2 సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, కండ్రిక గ్రామంలో 7 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎస్.టి. ఎస్.డి.ఎఫ్. నిధులు 20 లక్షలతో నిర్మించిన కండ్రిక గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. బంజర గ్రామంలో 5.30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, జమలాపురం గ్రామంలో 19.50 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, 5 కోట్ల 83 లక్షలతో చేపట్టిన జమలాపురం అటవీ పార్క్ కు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి సత్యనారాయణపురం గ్రామంలో ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వెంకటాపురం నుండి గట్ల గౌరారం రోడ్డు అభివృద్ధి పనులకు, సత్యనారాయణ పురం గ్రామంలో 9 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, నారాయణపురం గ్రామంలో 9.75 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, నారాయణ పురం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించి, వెంకటా పురం గ్రామంలో 15.50 లక్షలతో చేపట్టిన మూడు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డిపిఓ ఆశాలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణ సంఘం ఎన్నికల్లో జగదీష్ ప్రభంజనం...

- ఏకగ్రీవంగా ఎన్నిక...
- విజయోత్సవ మోటార్ సైకిల్ ర్యాలీ

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సంఘ ఎన్నికల్లో ఎలమందల జగదీష్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. సంఘ సభ్యులు, మిత్రులు రంగులు చల్లుకుని అభినందనలు తెలిపారు. రోటరీ నగర్ లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం సంఘం ఆధ్వర్యంలో నగరంలో ప్రధాన కూడళ్ళ ను కలుపుతూ భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ తనతో పాటు కార్యదర్శి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.నేటి నుంచి ఇంకా తనపై బాధ్యత పెరిగిందని, సంఘంలో ఉన్న ప్రతి సభ్యుడికి ఏ ఇబ్బంది వచ్చిన అందుబాటులో ఉండి ఎల్లవేళలా సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. త్వరలో సంఘంలో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడికి సంఘం యొక్క ఐడి కార్డు ఇప్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురభి సైదులు, శ్రీరాముల విజయ్, అద్దంకి పాపారావు, సురభి సందీప్, కొలిపాక రాఘవేందర్, యలమందల శీను, దోమ కొండ నాగేశ్వరరావు, శ్రీపతి రామనాథం, యలవందల కోటయ్య, శ్రీకాద శ్రీనివాస్, శ్రీరాములు సైదులు, శతకోటి వెంకటేష్,యలమందల రామారావు కొలిపాక రాఘవేంద్రరావు, వంగూరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ గారి మానవత్వం..

- పేదల..పెద్దాస్పత్రిలో ఫ్రీజర్ల ఏర్పాటుకు సాయం...
- రూ.8లక్షలు మంజూరు చేసిన రామసహాయం



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి మార్చురీలో శీతల శవపేటికలు (ఫ్రీజర్ల)ఏర్పాటుకు ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి గారు రూ. 8 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు.. కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ వివరాలు.. గతేడాది అక్టోబర్ 22వ తేదీన ఖమ్మం ఎంపీ గారు పెద్దాస్పత్రిని సందర్శించిన సందర్భంలో ఫ్రీజర్ల కొరత ఉందని సూపరింటెండెంట్ ద్వారా తెలుసుకున్నారు. దీంతో ఆయన స్పందించి.. ఫ్రీజర్లు ఏర్పాటు చేయిస్తామన్నారు. ఈ క్రమంలో ఆరు ఫ్రీజర్ల కొనుగోలుకు ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ. 8 లక్షలను కేటాయించారు. సత్వరమే సమకూర్చాలని తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్, అధికారులు, వైద్య సిబ్బంది ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# బస్సు డిపో రోడ్ వెడల్పు చేయాలని రాస్తారోకో






ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ప్రజా రవాణాకు తీవ్ర ఆటంకంగా మారిన ఖమ్మం బస్సు డిపో రోడ్ ను వెంటనే 80 అడుగుల రోడ్ గా వెడల్పు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం సీపీఎం పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం డిపో రోడ్ పై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ మయూరి సెంటర్ నుంచి బైపాస్ రోడ్ వరకు డిపో రోడ్ వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో రోడ్ ను వెడల్పు చేయకుండా కాంట్రాక్టర్ ల లాభాలు కోసం డివైడర్ లు కట్టి సమస్యను మరింత పెంచారని ఆరోపించారు. ఇప్పుడు ప్రభుత్వం అయిన వెంటనే రోడ్ వెడల్పు కు పూనుకోవాలి అని డిమాండ్ చేశారు. రోడ్ వెడల్పు లో ఏదైనా కుటుంబం నష్టపోతే తగిన పరిహారం చెల్లించి రోడ్ ను 80 అడుగుల రోడ్ గా వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి రోజూ వేలాది వాహనాలు ఈ రోడ్ పై ప్రయాణం చేయడం ఫలితంగా రోడ్ ఇరుకుగా మారి ట్రాఫిక్ జామ్ అవుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేసామని తెలిపారు. రాబోయే కాలంలో ఖమ్మం మంత్రి జోక్యం చేసుకుని సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు చింతల రమేష్, ప్రవీణ్, యర్రా మల్లికార్జున్, జె వెంకన్న బాబు, CH భద్రం , డి.వీరబాబు, భుక్యా ఉపేంద్ర నాయక్, మచ్చా సూర్యం , పి నాగేశ్వరరావు, Sk హుస్సేన్, పి వాసు , అంబటిపూడి సుధాకర్, మల్లికార్జున్ రెడ్డి , గుమ్మడి బిక్షం, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపసంచాలకులు హాస్టల్లో రాత్రి బస





**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహం బనగండ్లపాడులో ఈరోజు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఖమ్మం జిల్లా ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ ప్రభుత్వ ఆదేశాల మేరకు వసతి గృహంలో విద్యార్థులతో భోజనం చేసి, వారికి ప్రభుత్వం నుంచి అందించిన కార్పెట్, బెడ్ షీట్, ఉలెన్ రగ్గులు, స్వెటర్స్, స్పోర్ట్స్ డ్రెస్, నాలుగు జతల బట్టలు, మరియు నూతన మెనూపై విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సౌకర్యాలను ఉపయోగించుకొని పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యార్థులతో పాటు రాత్రి వసతి గృహంలో నిద్రించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏ ఎస్ సి డి ఓ కె.వెంకటేశ్వరరావు, వసతి గృహ సంక్షేమ అధికారి టి.దసరద్, ట్యూటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## హంస వాహనం ట్రయల్ రన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ఈవో రమాదేవి



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

ముక్కోటి ఉత్సవాలలో భాగంగా జనవరి 9వ తేదీ సాయంత్రం పర్ణశాల పవిత్ర గోదావరి నదిలో సీతారామచంద్ర స్వామి వారు పడవపై జలవిహారం తెప్పోత్సవం కార్యక్రమం నిర్వహించనుండగా పర్ణశాల ఆలయ అధికారులు ఇప్పటికే హంస వాహనాన్ని అలంకరించి సిద్ధం చేయగా ఆ వాహనాన్ని మంగళవారం సాయంత్రం భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి మండల అధికారులతో గోదావరి నదిలో ట్రయల్ రన్ వేశారు. ఈ సందర్భంగా హంస వాహనంపై గోదావరి నదిలో కొంత దూరం ప్రయాణించారు . గత అనుభవాలను దృశ్య ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు హంస వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పదో తారీకు తెల్లవారుజామున జరిగే వైకుంఠ ద్వారదర్శన ఏర్పాట్లను పరిశీలించిన ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. వైకుంఠ ద్వార దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున పర్ణశాల గ్రామపంచాయతీ, పంచాయతీరాజ్ శాఖల అధికారుల సహకారంతో భక్తులకు వంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎ ఈ రాజ్ సుహాస్ , దుమ్ముగూడెం సిఐ అశోక్ , ఆర్ ఐ నరసింహారావు , పంచాయితీ సెక్రటరీ సంపత్ ,ఆలయ ఇంచార్జి అనిల్కుమార్ అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### డప్పు కొట్టి...చిందేసి చెపుతున్నా...

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ఎజెండా

- **డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయత పథకాలను ఈ నెల జనవరి 26 వ నుంచి అమలు చేయడానికి శ్రీకారం చుట్టింది దాన్ని పురస్క రించుకొని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సంబరాలను జరపాలని ఆదేశించింది. వారి అదేశానుసారంగా మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, బాణాసంచా కాల్చి, స్వీట్స్






పంచుతూ. సంబరాలు జరుపుతున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుకు న్యాయం జరగాలని ఉద్దేశంతో రైతు రుణమాఫీ, రైతు బీమా, రైతు భరోసాతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది అది చూసి ఓర్వలేని బీఆర్ఎస్, బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం చేస్తుంది గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లలో రైతుల కోసం 85 వేల కోట్లు ఖర్చు పెడితే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే 53 వేల కోట్లకు పైగా ఖర్చు చేసిందని అది మరిచి కారు పువ్వు ఆ రెండు ఒకటే నేడు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చితే దాన్ని సరిదిద్దుకుంటూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అప్పులకు వడ్డీనే 6000 కోట్లు చెల్లిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు గారు ఒక క్రమబద్ధమైన ప్రణాళిక వేసుకొని రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతుంటే ఆ అభివృద్ధిని చూసి తట్టుకోలేని బీఆర్ఎస్ బిజెపి ప్రజలకు తప్పుడు సంకేతాన్ని అందిస్తున్నారు ఇది మీకు తగదని హెచ్చరించినారు.. అనంతరం మేయర్ నీరజ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలుపరుస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు సంపూర్ణ మద్దతు ప్రకటించి జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో వీరితో పాటు డిప్యూటి మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, జిల్లా మహి ళా, కిసాన్, ఓబీసీ, ఎస్సీ, మైనారిటీ సెల్,సేవాదళ్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్, పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,జిల్లా ఐఎన్ టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ షై పాషా, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, నగర ఓబీసీ, మైనారిటీ అధ్యక్షు లు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, కొంటెము క్కల నాగేశ్వరరావు, కోటేరు నర్సిరెడ్డి, బొజెడ్ల సత్యనారాయణ, గడ్డం వెంకటయ్య, వాసిం, మహమూద్, సంపటం నరసింహరావు, ఏలూరి రవి కుమార్, దొడ్డా ప్రవీణ్, కిలారి అనిల్, జెర్రిపోతుల అంజనీ కుమార్, బచ్చలికూర నాగరా జు, బోయిన వేణు, అభిరామ్, ముజాహిద్దీన్, ఫరీద్ ఖాద్రి, చంద్రం, బెజ్జం గంగాధర్, సురేష్ నాయక్, జాని, బడేమియా, భద్రకాళీ, ప్రతిభారెడ్డి, జ్యోతి, రమాదేవి, లక్ష్మి, భవాని, సమీరా, పర్వత శ్రీను, కొలిపొంగు రమేష్,ఏదునూరి సీతారాము లు, కొప్పుల గోవిందరావు, కూరపాటి కిషోర్, కిలారి మనోహర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# టౌన్‌లో సమస్యలను వెంటనే పరిష్కరించాలి:సిపిఎం

**ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం 3 టౌన్‌లో ఉన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు స్థానిక 31వ డివిజన్లో బోసు సెంటర్లో ఎన్నో సంవత్సరాల నుండి బోసు సెంటర్ ప్రజలకు వ్యవసాయ మార్కెట్లో పని చేసే కార్మికులకు రైతులకు ఎంతో ఉపయోగపడే మంచినీరు ట్యాంకర్ ఉన్నది. ఆ ట్యాంకులో నీళ్ల వల్ల మార్కెట్లో పనిచేసే మహిళలకు కార్మికులకు రైతులకు ఆ నీరు చాలా ఉపయోగపడుతుందని ఎండాకాలంలో ఇంకా బాగా ఉపయోగపడుతుందని అలాంటి టాంకర్ ని మున్సిపల్ అధికారులు దానిని తొలగించాలని చూస్తున్నారని సమాచారం తెలుసుకోగా సిపిఎం పార్టీ నాయకత్వ బృందంతో ఖమ్మం నగర మున్సిపల్ మేయర్ పునుకొల్లు నీరజ గారికి యర్రా శ్రీకాంత్ ఫోను లో తెలియపరచగా ఆమె వెంటనే స్పందించి అధికారులతోటి ఆ ట్యాంకర్ ఉన్నచోటికి బోస్ సెంటర్ కి వచ్చి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ నీళ్ల ట్యాంకు ఉండటం వలన బోసు సెంటర్లో వాహనాలు యాక్సిడెంట్లు కాకుండా అది కాపాడుతుందని ఆ ట్యాంక్ లేకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని దానిని అలాగే ఉంచడం ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని ఆ ట్యాంకులో నీళ్లు సుమారు డివిజన్ ప్రజలకి మార్కెట్లో పనిచేసే కార్మికులకి రైతులకి చాలామందికి ఆ ట్యాంకులో నీళ్లు ఉపయోగపడుతున్నాయి కావున ఆ ట్యాంక్‌ని తొలగించోదని అది ఎప్పటినుండో ఉన్నదని



మంచి కట్టడం అని ఆయన నీరజ గారికి వివరించడం జరిగింది. తర్వాత డివిజన్లో ఉన్న పార్క్ లో ఉన్న సమస్యలను కూడా నీరజా గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఆమె కూడా పార్కును సందర్శించి అక్కడ సమస్యలని అడిగి తెలుసుకున్నారు ప్రజలు వాకింగ్ చేసే ట్రాకు నాపబండల తోటి ఉన్నది ఆ నాప బండలు కూడా పగిలిపోయి ఉన్నాయి వాటి వల్ల వాకింగ్ చేసేటప్పుడు బండలు కాళ్లకు తగిలి కింద పడుతున్నారు కావున ఆ బండలను తొలగించి మట్టి ట్రాకింగ్ పోయాలని మట్టి అటు సైడ్ ఇటు సైడ్ జారకుండా రెండువైపులా చిన్న గోడలను నిర్మించాలని ఆయన కోరడం జరిగింది. ఇంకా పార్కులో వ్యాయామం చేసే పరికరాలు కొన్ని పనిచేయడం లేదు వాటిని కూడా రిపేర్ చేయించాలని అలాగే ఇంకా త్రీ టౌన్ లో ఉన్న ఇతర పార్కులలో కూడా వ్యాయామం చేసే సామాన్లు పాడైపోయినాయి రిపేర్లు చేసి వాటిని సరిచేయాలని ఆయన కోరడం జరిగింది దానికి మేయర్ గారు సానుకూలంగా స్పందించి ట్యాంక్ మీద అలాగే పార్కులో సమస్యల మీద వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు పత్తిపాక నాగ సులోచన, సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు 35వ డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, షేక్ హిమామ్, యర్రా రంజిత్, ఎస్ కే బాబు, పోతురాజు జార్జి,ఎస్కే మస్తాన్, రంగు హనుమంతచారి, యర్రా నగేష్, బండారు సునీత, ఎర్ర నాగరాజు, యమ్మని వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుభరోసా అమలుకు చర్యలు వేగవంతం...

- మంత్రి తుమ్మల



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రైతుభరోసా పథకం అమలు కు చర్యలు వేగవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, అనుబంధారంగాల ప్రగతిపై అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వ ప్రాధాన్యత ఎరిగి పనిచేయాలని హితవు పలికారు. రైతులు, ప్రజా ప్రతినిధుల, మంత్రుల నుంచి వచ్చే విజ్ఞప్తులపై సత్వరమే పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. పరిష్కారంలో జరిగిన జాప్యం పట్ల అధికారులపై తుమ్మల అసహనం వ్యక్తం చేశారు. అధిక మొత్తంలో సన్న, చిన్నకారు రైతుల ప్రయోజనం అందేలా వ్యవసాయ యాంత్రికరణను, సూక్ష్మ సేద్య పరికరాలకు మరింతగా ప్రోత్సాహం అందిస్తామన్నారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరములో ఇంకో 1000 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ట్రేడర్లు రైతుల వద్దకు వెళ్ళి కొనేలా రాష్ట్రంలో 3 ఆధునిక మార్కెట్లను అధునాతన హంగులతో ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా



మంత్రి ఆదేశించారు. సంచార భూసార పరీక్ష కేంద్రాలను ఉమ్మడి జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవల్సిందిగా ఆదేశాలిచ్చారు. వర్సిటీలలో ప్రస్తుతమున్న మౌలిక సదుపాయాల వృద్ధికి, కొత్త భవనాల నిర్మాణాలకు బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా ఆదేశాలిచ్చారు. రైతు వేదికల నిర్వహణ ఖర్చుల నిధుల విడుదలకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. సేంద్రియ వ్యవసాయంపై ప్రత్యేకదృష్టి పెట్టాలని, వచ్చే బడ్జెట్లో ప్రభుత్వ ప్రాధాన్యతలను, కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు.

## ఆదర్శ కులాంతర వివాహాలు చేసుకోవడంలో యువత ముందుండాలి

- డి.వై.యఫ్.ఐ పూర్వ జిల్లా నాయకులు వై.విక్రమ్ పిలుపు





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఆదర్శ కులాంతర వివాహాలు చేసుకోవడంలో యువత ముందు ఉండాలనీ, పౌరసమాజం కులంతర ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలనీ డి.వై.యఫ్.ఐ జిల్లా పూర్వ నాయకులు వై.విక్రమ్, రిటైర్డ్ లెక్చరర్ టీ లక్ష్మీనర్సయ్య లు పిలుపునిచ్చారు.ఇస్థానిక సుందరయ్య భవన్ లో రఘునాధపాలెం మండలం పువ్వాడ నగర్ కి చెందిన సాయి గణేష్,యామిని లకు డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా కమిటీ చేగువేరా ఆదర్శ వివాహ వేదిక ఆధ్వర్యంలో 76వ ఆదర్శ వివాహం నిర్వహించడం జరిగింది. ఈ వివాహ వేడుకకు ఆచార్యులుగా రిటైర్డ్ లెక్చరర్ టీ.లక్ష్మీనర్సయ్య, చింతల.రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో ముఖ్య అతిథిగాడి.వై.యఫ్.ఐ జిల్లా పూర్వ నాయకులు వై.విక్రమ్, దొంగల తిరుపతి రావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నిటి.రమ్య లు పాల్గొని మాట్లాడుతూ నేడు సమాజంలో నిజమైన ప్రేమికులకు రక్షణ లేకుండా పోయిందని, కులాంతర వివాహం చేసుకునే వారిపై కొందరు దాడులకు పాల్పడుతున్నారని పరువు హత్యలు చేస్తున్నారని అలాంటి సంఘటనలను అందరూ వ్యతిరేకించాలని వారు అన్నారు. ఆదర్శ కులాంతర వివాహాలు చేసుకోవడంలో యువత ముందుండా లని, కులాంతర, మతాంతర వివాహాలు చేసుకునే వారికి రక్షణ చట్టం తేవాలని, సంక్షేమ పథకాలు ప్రత్యేక అవకాశం కల్పించాలని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.కులాంతర వివాహాలతో కుల నిర్మూలనకు కొంత కృషి జరుగుతుందని అందుకే ఆదర్శ కులాంతర వివాహాలు చేసుకోవడంలో యువత ముందుండాలనీ, పౌరసమాజ కులంతర ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలనీ నిజమైన ప్రేమికుల కు అండగా డి.వై.యఫ్.ఐ చేగువేరా ఆదర్శ వివాహ వేదిక ఉంటుం దనీ వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివై.యఫ్ఐ జిల్లా నాయకులు కొంగర నవీన్, కూచిపూడి నరేష్, షేక్ ఇమామ్, మట్ట ప్రసన్న, నాగేశ్వరావు, యస్.యాఫ్. ఐ నాయకులు వినోద్,వెంకట్ వధూవరుల స్నేహితులు, బంధువులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి వెంట నడుద్దాం.. వర్గీకరణను సాధిద్దాం

- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పిడమర్తి, వక్కలగడ్డ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

మంగళవారం ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారిద్దరూ మాట్లాడు తూ ఫిబ్రవరి 2వ తారీఖున ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద జరిగే మాదిగ యువజన విద్యార్థి గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . అదేవిధంగా పిడమర్తి రవి మాట్లాడుతూ మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జిల్లాలో వారీగా వర్గీకరణ వర్గీకరణను చేయాలని అన్నారు . వక్కలగడ్డ సోమచంద్రశేఖర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 10 నియోజకవ ర్గాల్లో గెలుపు ఓటములను నిర్ణయించేది మాదిగ సామాజిక వర్గమేనని పదిమంది




ఎమ్మెల్యేలకు గెలుపులో మాదిగలు కీలకంగా ఉన్నారని తెలియజేశారు . ఖమ్మం జిల్లాలో రెండు ఎస్సీ నియోజకవర్గాలు ఉన్నప్పటికీ మాదిగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు . కావున రాబోయే రోజుల్లో ఎమ్మెల్సీ పదవులను ఖమ్మం జిల్లాకు చెందిన మాదిగలకు వచ్చే విధంగా పదిమంది శాసనసభ్యులు కూడా కృషి చేయాలని వారి యొక్క నిబద్ధతను చాటి చెప్పా లని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని అదేవిధంగా నామినేటెడ్ పదవుల్లోనూ రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ పదవుల్లోనూ మాదిగ సామాజిక



వర్గానికి జనాభా దామాషా ప్రకారం కచ్చితంగా అవకాశాలు కల్పించాలని కోరారు.అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాదిగ సామాజిక వర్గానికి నమ్మకం ఉందని వర్గీకరణను కచ్చితంగా ఆయన శాస్త్రీయబద్ధం గా చేస్తారని నమ్ముతున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ ఉపాధ్యక్షులు మట్టే గురుమూర్తి , తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ నందు నరసింహారావు , తోళ్ల రాకేష్ , పాతకోటి కరెంట్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేస్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు, స్నాక్స్ పంపిణీ

**కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి**

మంగళవారం కొణిజర్ల మండల పరిధిలోని తనికెళ్ళ, లో కొణిజర్ల మండల ఎస్సై సూరజ్ చేతులమీదుగా పిల్లల కు దుప్పట్లు, స్నాక్స్ పంపిణి గ్రేస్ సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో కొణిజర్ల, పెద్దమునగాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, పెద్దగోపతి ప్రధానోపాధ్యాయులు మార్క్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, తనికెళ్ళ, అమ్మపాలెం ప్రాథమిక పాఠశాలల కు విద్యార్థిని విద్యార్థులకు గ్రేస్ సర్వీసెస్ సొసైటీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో దుప్పట్లు, ప్రతి విద్యార్థికి స్నాక్స్ మరియు టాయ్స్ పంపిణి



చేయడం జరిగింది. వారు ప్రతి సంవత్సరం ఇదే విధంగా పిల్లలకు దుప్పట్లు, స్నాక్స్, కాస్మోటిక్స్ ని పంపిణీ చేస్తున్నారు. కరోనా సమయంలో మండలం లో గల అన్ని గ్రామంలో నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టాలు పెన్నులు, పెన్సిల్లు, స్కేల్ కూడా పంపిణీ చేశారు. మంగళవారం మొత్తం 1000 మంది విద్యార్థులకు ఈ కిట్టు ను పంపిణీ చేయడం జరిగింది. సంస్థ బాధ్యులు వేణు మాట్లాడుతూ విద్యార్థులందరూ చక్కగా చదువుకోవాలని మీకు ఏ అవసరం ఉన్న గ్రేస్ సంస్థ మీవెన్నంటూ ఉంటుందని అన్నివేళలా సహాయ సహకారాలు అందించడానికి తమ సంస్థ సిద్ధంగా ఉన్నదని ఆయన తెలిపారు. తమ సంస్థ ద్వారా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమమునకు పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు జి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ కళాశాలల ప్రిన్సిపాల్ శ్రీవేణు, ఉమేష్, నరసింహారావు లు, ప్రధానోపాధ్యాయులు శాంత కుమారి, కృష్ణయ్య, మార్క్స్, ఫిజికల్ డైరెక్టర్ రంజాన్ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.